PURCHASE DIVISION
Advice for approval for credit to supplier

Date:	27/6/23	Prepared by	Ymurali	Serial no.	
Supplier name	Vignesh			HO inward no.	
Firm/Company	MODI CONSULTANCY SERVICES Mcs	Project		HO received date	
PO/WO date	8/6/23	PO/WO No.	8008	Scan ID.	

Sl no.	Bill no.	Bill date	Bill amount	Original attached
1.	116	16/6/23	4895/-	☐ Yes ☐ No
2.				☐ Yes ☐ No
3.				☐ Yes ☐ No
4.				☐ Yes ☐ No

Amount A – Bills total (Excluding Transport & Hamali Charges):	
Proof of delivery by way of: ☐ DCs/bill ☐ Steel report ☐ RMC pour report ☐ Solid block report ☐ Installation report	
MRN nos.: 20230627031 — Proof of delivery matches MRN	☐ Yes ☐ No
Amount B – Other Credits : Transportation charges	
Amount C – Other Debits :	
Amount D (D=A+B-C) – Amount to be credited to the supplier:	4895/-
Amount E – PO / WO value:	4895/-
Amount F – Difference (A – E):	
Quantity received as per PO / WO	☐ Yes ☐ Excess received ☐ Short received ☐ Part received
Close PO / WO	☐ Yes ☐ No – wait for balance material ☐ Other
Payment – due date	
Remarks:	

Approved by	Purchase Officer	Purchase Manager	M D	Accountant	Accounts Manager
Name:	Ymurali				
Sign:					
Date	27/6/23	APPROVED BY 27 JUN 2023			
Approval limit	Upto 20k	Above 20k	Above 100k	Upto 20k	Above 20k

Notes: 1. In case amount to be credited to supplier and the bills total does not match, accountants to prepare JV for debit or credit. 2. This set should only have 5 documents i.e., advice to credit to supplier, original bill, proof of delivery, original purchase order with barcode, original requisition. 3. Do not attach additional documents like weighment slips, RMC batch reports, duplicate documents, Eway bills, test reports, etc. 4. In Amount A, exclude transport, Hamali charges, etc., and instead include in Amount B. 5. This report must reach HO within one working day of approval by purchase officer/purchase manager.

Green MEDIA

TAX INVOICE

V GREEN MEDIA Pvt. Ltd.
3-6-530/2, Street No.7, Himayathnagar
Hyderabad - 500 029, T.S., India
CIN: U74300AP2011PTC075248

To,
M/s **Modi Consultancy Services**
5-4-187/3&4,II Floor,M.G.Road, Secunderabad-500003

Phone no

Invoice No.	VGM-2324-116	Date : 16-06-2023
Your P.O No.	20230608008	Date : 08-06-2023
DC No :		Date : 17-04-2023
Order Confirmed by :		

S. No	Description	HSN/ SAC	Qty	Rate	CGST %	SGST %	IGST %	Amount
1	Advertisement "Vista Ad in Sakshi" Size:3.7x7 cm Publication:Sakshi Date of Pub:10-06-2023	998636	1 NOS	4662.00	2.50	2.50		4662.00

	OUR	CUSTOMER
GSTIN :	36AADCV9375P1ZC	
TIN No. :	36641857335	
STC No. :	AADCV9375PSD001	
IT PAN No:	AADCV9375P	

Total Amount	4,662.00
Total CGST Amount	116.55
Total SGST Amount	116.55
Total IGST Amount	
Grand Total (INR)	**4,895.10**

Amount in Indian Rupees :
FOUR THOUSAND EIGHT HUNDRED AND NINETY FIVE AND PAISE TEN ONLY

- Payment should be made by Crossed Demand Draft / Cheque in favour **M/s V GREEN MEDIA PVT. LTD** payable at Hyderabad.
- Interest @ 24 % p.a. is charged on unrealised payments.
- Complaints /Clarifications will not be entertained after 7days of delivery.
- Subject to Hyderabad jurisdiction only.

- E & O. E.

Bank Details : HDFC Bank Ltd.
Panjagutta, Hyderabad.
A/c : 50200033057768, IFSC CODE :

For V Green Media Pvt Ltd.

Receiver's Signature & Stamp   Prepared by   Checked by   Authorised Signatory

HRN – 20230627031

Purchase Order

Original

From Company:	Modi Consultancy Services 5-4-187/3&4, IInd Floor, Soham Mansion MG Road Secunderabad Hyderabad,Telangana,500003 GSTNO:

Supplier Details

V Green Media Pvt.Ltd.
3-6-530/3, 1st floor, street.no.7, (opp. lane of Minerva coffee shop) Himayathnagar.
Hyderabad.
Hyderabad, TG, 500029
GSTIN:36AADCV9375P1ZC
Accounts Department, 040 – 6646 4477
info@vgreenmedia.com

PO No	20230608008	Quote No	
PO Date	08 Jun 2023	Quote Date	08 Jun 2023
Supply Type	Purchase Order	Requisition Num	20230608005

SNo.	Item Name	Qty	Rate	Dis%	Taxable Amount	GST%						Amount
						IGST%	CGST%	SGST%	IGST AMT	CGST AMT	SGST AMT	
1	PROM2067-Promotions-Design Charges-Classified Display ad Single Column--Nos.	1.00	4,662.00	0%	4,662	0%	2.5%	2.5%	0	117	117	4,895
Addl Spec	VISTA ad in Sakshi Hyd on 10-06-2023											
Rupees in words : Four Thousand Eight Hundred And Ninety Five Only.								Total Amount ...	0	117	117	4,895

Terms and Conditions:-

Additional Specifications	VISTA ad in Sakshi Hyd on 10-06-2023
Tax :	Inclusive of GST and other taxes.
Delivery Date :	Within 3 days of PO
Delivery Location :	As given above.
Transport:	By Vendor or Purchaser
Advance Paid :	Nil. / ___ % of PO value.

11
సాక్షి రియల్టీ
శనివారం
10-6-2023

బెంగళూరు వెనక్కి...
హైదరాబాద్ ముందుకు

- ఆఫీసు స్పేస్ సరఫరాలో తొలి స్థానం
- మార్కెట్‌లోకి కొత్తగా 1.49 కోట్ల చ.అ. స్థలం
- బెంగళూరులో 1.26 కోట్ల చ.అ. స్థలమే
- అనరాక్ గ్రూప్ నివేదిక వెల్లడి



సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్‌లో ఆఫీసు స్పేస్ అదిరిపోయింది. 2023 ఆర్థిక సంవత్సరం (ఎఫ్‌వై)లో దేశంలోని ఏడు ప్రధాన నగరాలలో కార్యాలయాల స్థలాల సరఫరాలో భాగ్యనగరం తొలి స్థానంలో నిలిచింది. బెంగళూరు, చెన్నై, ఎన్సీఆర్, ముంబై వంటి మెట్రోలను వెనక్కి నెట్టేసి పతాక స్థాయికి చేరింది. 31 శాతం వాటాతో నగరంలో కొత్తగా 1.49 కోట్ల చ.అ. ఆఫీసు స్పేస్ సప్లయి రాగా.. 26 శాతం వాటాతో బెంగళూరులో 1.26 కోట్ల చ.అ. స్థలం సరఫరా జరిగిందని అనరాక్ గ్రూప్ నివేదిక వెల్లడించింది.

- దేశంలోని ఏడు ప్రధాన నగరాలలో 2023 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 4.88 కోట్ల చ.అ. ఆఫీసు స్పేస్ మార్కెట్లోకి వచ్చింది. 3.61 కోట్ల చ.అ. లావాదేవీలు జరిగాయి. అంత క్రితం ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే సరఫరాలో క్షీణత, లావాదేవీలలో వృద్ధి నమోదయింది. 2022 ఎఫ్‌వైలో 5.12 కోట్ల చ.అ. స్థలం సరఫరా కాగా.. 3.40 కోట్ల చ.అ. లావాదేవీలు పూర్తయ్యాయి. 2023 ఎఫ్‌వైలో ఎన్సీఆర్‌లో 88.2 లక్షల చ.అ. ఆఫీసు స్పేస్ సప్లయి కాగా.. ఎంఎంఆర్‌లో మరీ దారుణంగా కేవలం 41.8 లక్షల చ.అ.లకే పరిమితమైంది. అంతక్రితం ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 46 శాతం తక్కువ.

గ్రేడ్-ఏ అధరహో..

ఒక్క హైదరాబాద్‌లో మినహా ప్రధాన మెట్రో నగరాలన్నింటిలోనూ గ్రేడ్-ఏ ఆఫీసు స్పేస్ వెకెన్సీలో క్షీణత నమోదయింది. ఉద్యోగుల లే-ఆఫ్‌లు, పరిమిత స్థాయిలో కంపెనీల విస్తరణ వంటి ప్రతికూల వాతావరణంలోనూ భాగ్యనగరంలో వృద్ధి నమోదయింది. వార్షిక ప్రాతిపదికన హైదరాబాద్‌లో గ్రేడ్-ఏ ఆఫీసు స్పేస్ వెకెన్సీలో 0.5 శాతం పెరుగుదల కనిపించింది. మిగిలిన ఆరు నగరాలలో 0.1 శాతం నుంచి 0.5 శాతం మధ్య తగ్గుదల నమోదయింది. అత్యధికంగా ఎంఎంఆర్‌లో 0.5 శాతం క్షీణత నమోదు కాగా.. కోల్‌కతాలో 0.4 శాతం, పుణేలో 0.2 శాతం, బెంగళూరు, చెన్నై, ఎన్సీఆర్‌లలో 0.1 శాతం తగ్గుదల కనిపించింది.

లావాదేవీల్లో మూడో స్థానం..

2022 ఆర్థిక సంవత్సరంలో హైదరాబాద్‌లో 1.18 కోట్ల చ.అ. ఆఫీసు స్పేస్ సప్లయి జరిగింది. అలాగే 78.5 లక్షల చ.అ. లావాదేవీలు జరిగాయి. అదే బెంగళూరులో 1.45 కోట్ల చ.అ. సప్లయి జరగగా 76 లక్షలు చ.అ. స్థలం లావాదేవీలు జరిగాయి. ఇక 2023 ఎఫ్‌వైలో ఆఫీసు స్పేస్ లావాదేవీలలో హైదరాబాద్ మూడో స్థానంలో నిలిచింది. ఇక్కడ నగరంలో 68.8 లక్షల చ.అ. కార్యాలయ స్థలాల లావాదేవీలు జరిగాయి. 98.8 లక్షల చ.అ.ల నికర లావాదేవీలతో బెంగళూరు తొలి స్థానంలో నిలవగా.. 68.9 లక్షలు చ.అ. లావాదేవీలతో రెండో స్థానంలో ఎన్సీఆర్ నిలిచింది.

4 శాతం పెరిగిన అద్దెలు..

ఏడాది కాలంలో ఆఫీసు స్పేస్ అద్దెలు 4 శాతం మేర పెరిగాయి. నగరాల వారీగా చూస్తే.. అత్యధికంగా పుణే, బెంగళూరులో ఆఫీసు రెంట్లు పెరిగాయి. పుణేలో 10 శాతం, బెంగళూరులో 9 శాతం అద్దెలు వృద్ధి చెందగా.. హైదరాబాద్‌లో 7 శాతం మేర పెరిగాయి. అత్యంత ఖరీదైన ఆఫీసు స్పేస్ మార్కెట్‌గా ఎంఎంఆర్ నిలిచింది. ఇక్కడ చ.అ. అద్దె నెలకు రూ.182 కాగా.. బెంగళూరులో రూ.85, ఎన్సీఆర్‌లో రూ.82, కోల్‌కతాలో రూ.54గా ఉన్నాయి.

నగరాల వారీగా ఆఫీసు స్పేస్ సరఫరా, లావాదేవీలు: (చ.అ. లక్షల్లో)

నగరం	సరఫరా	లావాదేవీలు
హైదరాబాద్	1.494 కోట్లు	68.8
బెంగళూరు	1.266 కోట్లు	98.8
ఎన్సీఆర్	88.2	68.9
ఎంఎంఆర్	41.8	53.7
పుణే	41.5	30.1
చెన్నై	36.9	34.6
కోల్‌కతా	3.2	6.5

సాక్షి, హైదరాబాద్: దేశీయ స్థిరాస్తి రంగంలో ప్రవాస భారతీయులు (ఎన్నారై) పెట్టుబడులు పెరిగాయి. ప్రత్యేకంగా కరోనా తర్వాతి నుంచి గృహ విభాగంలో ఎన్నారై ఇన్వెస్ట్‌మెంట్లు రెట్టింపయ్యాయి. ప్రముఖ, బ్రాండెడ్ నిర్మాణ సంస్థలలో ప్రతి ఐదుగురిలో ఒకరు ఎన్నారై కస్టమర్లే ఉంటున్నారు ఇండియా సోథెబీస్ ఇంటర్నేషనల్ రియల్టీ సర్వే వెల్లడించింది. కరోనా కంటే ముందు ప్రీమియం, లగ్జరీ ప్రాజెక్ట్‌ల అమ్మకాలలో ఎన్నారైల వాటా 10 శాతం కంటే తక్కువగా ఉండేది. మహమ్మారి తర్వాతి నుంచి 20 శాతానికి రెండింతలు పెరిగింది.

తొలి మూడేళ్లలో కొనేస్తున్నారు..

సొంతూర్లలో ఇంటి కట్టించుకోవాలని సీటీని దీనమునకు భావన ప్రవాసులలో పెరిగింది. దీంతో అమెరికా వెళ్లిన హైదరాబాదీలు తొలి మూడేళ్లలో నగరంలో అపార్ట్‌మెంట్ కొనేస్తున్నారని గిరిధారి హోమ్స్ ఎండీ ఇంద్రసేనా రెడ్డి అభిప్రాయపడ్డారు. కొందరు యువ ఎన్నారైలైతే ప్రాంగంగా పెద్దదిగా ప్రాంతాలలో పెద్ద ఎత్తున భూములను కొనుగోలు చేసి, స్థానిక డెవలపర్ భాగస్వామ్యంతో స్థిరాస్తి రంగంలోకి ఎంట్రీ ఇస్తున్నారని చెప్పారు. విదేశాలలో జరిగే ప్రాపర్టీ షోలలో హైదరాబాద్ డెవలపర్లు పాల్గొని ప్రాజెక్ట్‌లను ప్రదర్శిస్తున్నారు. ప్రాపర్టీ పోర్టల్స్, విదేశాలలో బ్రాంచ్ ఆఫీసులను తెరిచి, హైదరాబాద్ అభివృద్ధి, ఇక్కడ ప్రాజెక్ట్‌ల వివరాలు మార్కెటింగ్ ద్వారా ప్రచారం చేస్తూ.. ఎన్నారైలను ఆకర్షిస్తున్నారు.

ఏం కొంటున్నారంటే..

దేశీయ స్థిరాస్తి రంగంలో ప్రవాసుల ప్రాధాన్యాలు మారుతున్నాయి. గతంలో వాణిజ్య సముదాయాలలో పెట్టుబడులకు ఆసక్తి చూపించిన ప్రవాసులు.. క్రమంగా గృహ విభాగంపై కూడా దృష్టిసారించారు. లగ్జరీ, అల్ట్రా ప్రీమియం, లగ్జరీ విల్లాలు, విల్లామెంట్లు, ఇమ్మిడి అపార్ట్‌మెంట్లు భవన సముదాయం (కండోమినియం), బ్రాండెడ్ గృహాల కోసం సంపన్న కొనుగోలుదారులు ఆసక్తిగా ఉన్నారు. దుబాయ్, సింగపూర్, అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లోని హై నెట్‌వర్త్ ఇండివిడ్యువల్స్ (హెచ్ఎన్ఐ) ప్రవాసులు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని రియల్టీలో పెట్టుబడులకు ఆసక్తి చూపిస్తున్నారు.

డాలర్ విలువ పెరగడమే..

సరళీకృత పన్ను విధానం, ప్రాపర్టీ విలువలు, ధరల వృద్ధి, సులువైన కరెన్సీ ఎక్స్ఛేంజ్, డిజిటలైజేషన్, పారదర్శక విలువలు వంటి కారణంగా గత మూడేళ్లుగా దేశీయ స్థిరాస్తి రంగంలో పెట్టుబడులకు ప్రవాసుల ఆసక్తి పెరిగింది. రూపాయితో పోలిస్తే డాలర్ విలువ పెరగడంతో స్వదేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన తరుణమని ఎన్నారైలు భావిస్తున్నారు. వర్క్ ఫ్రం హోమ్ రెండేళ్లలో దేశంలో లగ్జరీ ప్రాపర్టీలను కొనుగోలు చేసేందుకు ప్రవాసీయులు ఆసక్తి చూపుతున్నారు. విశ్వసనీయమైన, మంచి ట్రాక్ రికార్డ్ ఉన్న డెవలపర్‌కు ఎన్నారై కస్టమర్లకు కొరత లేదు. నిర్మాణంలో నాణ్యత, ఆధునిక వసతులు, గడువులోగా నిర్మాణం పూర్తి, ప్రాపర్టీ ధరల వృద్ధి ఇవే స్థిరాస్తి కొనుగోళ్లలో ప్రవాసుల ఎంపికలు.



ప్రతి ఐదుగురిలో ఒకరు ప్రవాసులే!

- ఎన్నారై పెట్టుబడులు రెట్టింపు
- గృహ విభాగంలో 20 శాతానికి చేరిక

ద్వితియార్థంలో మెరుగు

సాక్షి, సిటీబ్యూరో: ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో ఆఫీసు స్పేస్ రియల్టీలో బలమైన వృద్ధి కనిపించింది. అయితే ద్వితీయార్థంలో ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో మందగమనం కారణంగా భారత ఆఫీసు మార్కెట్‌పై సవాళ్లు కమ్ముకున్నాయని అనరాక్ గ్రూప్ రీసెర్చ్ హెడ్ ప్రశాంత్ ఠాకూర్ అభిప్రాయపడ్డారు. కార్పొరేట్ ఉద్యోగుల తొలగింపులు, ఆర్థిక మందగమనం వంటి పలు కారణాలతో పలువురు భవిష్యత్తులోనూ ఇదే ట్రెండ్ కొనసాగే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. చాలా వరకు ఐటీ, ఐటీఈఎస్ కంపెనీలు వ్యాపార కార్యకలాపాలు, కొత్త నియామకాలను తగ్గించుకుంటున్నాయని.. దీంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పనితీరును బట్టి 2024 ద్వితీయార్థంలో కొంత మెరుగు పడే అవకాశాలున్నాయని అభిప్రాయపడ్డారు.

మే నెలలో 31 శాతం వృద్ధి

- 5,877 అపార్ట్‌మెంట్ల రిజిస్ట్రేషన్స్
- వీటి విలువ రూ.2,994 కోట్లు

సాక్షి, హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్‌లో మే నెలలో 5,877 ప్రాపర్టీలు రిజిస్ట్రేషన్స్ అయ్యాయి. వీటి విలువ రూ.2,994 కోట్లు. ఏప్రిల్‌లో రూ.2,286 కోట్ల విలువ చేసే 4,494 ప్రాపర్టీలు రిజిస్ట్రేషన్స్‌తో పోలిస్తే మేలో 31 శాతం వృద్ధి నమోదయిందని నైట్‌ఫ్రాంక్ ఇండియా నివేదిక వెల్లడించింది. రూ.50 లక్షల లోపు ధర ఉండే మధ్య తరగతి గృహాలకు డిమాండ్ ఎక్కువగా ఉంది. గత నెలలో జరిగిన రిజిస్ట్రేషన్లలో 55 శాతం ప్రాపర్టీలు రూ.25-50 లక్షల మధ్య ధర ఉన్న గృహాలే. రూ.కోటిపైన ధర ఉన్న ప్రాపర్టీల వాటా ఏప్రిల్‌లో 6 శాతంగా ఉండగా.. మే నాటికి 9 శాతానికి పెరిగింది. అలాగే 1,000 నుంచి 2,000 చ.అ. విస్తీర్ణం గృహాల వాటా 70 శాతంగా ఉంది.